# కొరింథీయులవలె, మీ సంఘం కూడ ఆత్మవరాలను కలిగి ఉంది

పిల్లలకు బోధించేవారు S6b పాఠం చదివి అధ్యయనం చేయాలి.

**దేవుని నుండి తాము పొందిన ప్రత్యేక వరాలతో విశ్వాసులందరూ ఒకరికొకరు పరిచర్య చేయాలి.**



1. **మీసంఘంలోని విశ్వాసులు తమ ఆత్మవరాలతో పరిచర్య చేయునట్లు వారిని ప్రేరేపించడానికి ప్రార్థనతోనూ దేవుని వాక్యంతోనూ మిమ్మును మీరు సిద్ధపర్చుకొండి.**

ప్రస్తుత అవసరాలు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

**ప్రార్థన :** "ప్రభువైన యేసూ అన్ని సంఘాల మరియు అన్ని సహవాసాల సభ్యులు నిన్ను మరియు ఇతరులను సంతోషంతో సేవించడానికి నీవు వారిలో ఉంచిన శక్తిని గుర్తించడానికి సహాయం చేయి".

**రోమా 12:4-8లో** క్రింది విషయాలు కనుక్కోండి :

- విశ్వాసులకున్న ఆత్మవరాల ద్వారా ఎవరు లాభం పొందాలి? *(5వ వచనం)*
- ప్రతి విశ్వాసికి ఏ వరాలనివ్వాలో దేవుడు ఏవిధంగా నిర్ణయిస్తాడు? *(6వ వచనం)*
- మాట్లాడే రెండు వరాలేవి? *(6, 7 వచనాలు)*
- పరిచర్యకు సంబంధించిన మూడు వరాలేవి? *(7, 8 వచనాలు)*

**1 కొరింథి.12వ అధ్యాయములో** విశ్వాసులు ఒకరికొకరు పరిచర్య చేసుకోవడానికి పరిశుద్ధాత్ముడు ప్రతి విశ్వాసికి ఏ విధంగా శక్తిసామర్థ్యాలనిస్తాడో చూడండి.

- ఆత్మ వరాలను, సామర్థ్యాలను, కార్యకలాపాలను ఎవరు దయచేస్తారు? *(3-6 వచనాలు)*
- ఏ విశ్వాసులు ఆత్మవరాలను పొందుతారు? *(7, 11 వచనాలు)*
- ఏ ఉద్దేశంతో పరిశుద్ధాత్ముడు ఆత్మవరాలనిస్తాడు? *(7వ వచనం)*
- ఏ విశ్వాసి ఏ వరం పొందాలో ఎవరు ఎంపిక చేస్తారు? *(11వ వచనం)*
- ఏ క్రైస్తవులు దేవుని పరిశుద్ధాత్మను పొందుతారు? *(12, 13 వచనాలు)*
- ప్రతి క్రైస్తవుడూ కలిగి ఉండవల్సిన ఆత్మవరమేదైనా ఉందా. *(27-30 వచనాలు)*

**1 కొరింథి.14:24-26లో** క్రింది విషయాలు తెలుసుకొండి.

- సమావేశాలలో ప్రతి విశ్వాసి ఇతరులకు సేవచేయగల ఉదాహరణలు.
- ఆత్మ వరాలను ఉపయోగించడంలో ప్రతి విశ్వాసి ఉద్దేశం ఏమై ఉండాలి.

**ఎఫెసి.4:10–16లో** క్రింది విషయాలు కనుగొనండి.

- సంఘాలకు, సహవాసాలకు వరాలు మరియు శక్తిసామర్థ్యాలు కలిగిన వారిని ఎవరిస్తారు? (10–11 వచనాలు)
- సంఘాలకివ్వబడిన ఐదు రకాల తలాంతులుగల వ్యక్తులు (11వ వచనం)
- తలాంతులు, వరాలు గలవారు తమ వరాలతో తలాంతులతో ఏం చేయాలి. (12వ వచనం)
- సహవాసంలోని సభ్యులు తమ ఆత్మవరాలను ఉపయోగించినప్పుడు కలిగే ఫలితాలు? (13–16 వచనాలు)

**1 పేతురు 4:7–11లో** క్రింది విషయాలు కనుక్కోండి :

- విశ్వాసులు తమ ఆత్మవరాలను ఉపయోగించినప్పుడు ఒకరిపట్ల ఒకరు ఏ దృక్పథం కలిగిఉండాలి? *(7–9 వచనాలు)*
- విశ్వాసులు తమ ఆత్మవరాలతో ఏం చేయాలి? *(10వ వచనం)*
- ప్రధానమైన రెండు రకాల ఆత్మవరాలు *(11వ వచనం)*
- బోధనా వరంగల వ్యక్తులు మాట్లాడవల్సిన విషయాలు *(11వ వచనం)*
- తమ వరాలను ఉపయోగించడానికి తలాంతులు గల సేవకులకు ఎక్కడ బలం దొరుకుతుంది? *(11వ వచనం)*
- మన ఆత్మవరాలచేత మనం ఎవరిని మహిమపర్చాలి? *(11వ వచనం)*

బర్నబా "ఇచ్చే" వరాన్ని ఏ విధంగా ఉపయోగించాడో అపొ.కా.4:32–37లో చూడండి. ప్రోత్సహించే వరాన్ని ఎలా ఉపయోగించాడో అపొ.కా.9:22–27లోను విశ్వాసవరాన్ని ఎలా ఉపయోగించాడో అపొ.కా.11:22–66లోను, బోధించే వరాన్ని ఎలా ఉపయోగించాడో 13:1లోను, అపొస్తలత్వాన్ని ఎలా ఉపయోగించాడో అపొ.కా.13:2–4లోనూ చూడండి.

**2. మీ జతపనివారితో కలిసి వారమంతటికి కొరకు కార్యక్రమాలు రూపొందించుకొండి.**

ఆత్మవరాలను గూర్చి వివరణ కొరకు పౌలు –తిమోతి అధ్యయనం S6e కలిసి చదవండి. వివిధ సహవాసాల కాపరులతో కలిసి ఆ అధ్యయనాన్ని మరియు ఈ పాఠాన్ని సమీక్షించండి.

మీ సహవాసంలోని సభ్యులందరి ఆత్మవరాలను గూర్చి చర్చించండి.

ప్రతి విశ్వాసికి  ఉన్న వరమేదో తెలుసుకోవడానికి కాపరులు వారు మాట్లాడే మాటలు వినేలా మరియు వారిని పరిశీలనగా చూసేలా ఏర్పాటు చేయండి.

ఒకవేళ ఒక సహవాసానికి ఒక ఆత్మవరం అవసరమైతే ఆ వరం మరొక సహవాసంలో ఉంటే, తలాంతు కలిగిన వ్యక్తిని కొంత కాలం ఆ సహవాసానికి వెళ్ళమని చెప్పాలి.

**3. ఆరాధన సమయం కొరకు మీ జతపనివారితో కలిసి కార్యక్రమ ప్రణాళిక తయారు చేయండి.**

బర్నబా తన ఆత్మవరాలను ఏ విధంగా ఉపయోగించాడో చెప్పండి లేదా నాటికగా ప్రదర్శించండి. అవి అతని పేరునెందుకు మార్చయో చర్చించండి. (అపొ.కా.4:36)

ఒక విశ్వాసి పొందే ఆత్మవరాలను దేవుడే నిర్ణయిస్తాడని వివరించండి. వాటిని మనమే ఉద్దేశంతో ఉపయోగించాలో మరియు వాటిని ఉపయోగించడానికి మార్గదర్శక సూత్రాలేమిటో వివరించండి. పాఠం మొదటి భాగం నుండి ఆత్మవరాలను గూర్చి ప్రశ్నలడగండి.

తమ ఆత్మవరాలను జ్ఞానంతోనూ, ప్రేమతోనూ ఉపయోగించిన వారి నుండి తమకెలాంటి సహాయం లభించిందో విశ్వాసులు సాక్ష్యమివ్వాలి.

**1 కొరింథి. 14:24–31లోని** వాక్యాన్ని అందరూ కలిసి చదవండి. దానిలో పేర్కొనబడిన ఆత్మవరాలేమిటో విశ్వాసులు చెప్పాలి. సంఘాలలో ఆ వరాలు ఉపయోగించబడడం చూసినట్లయితే అది వివరించాలి.

పిల్లలు తాము తయారుచేసుకొన్న నాటికను ప్రదర్శించాలి ప్రశ్నలడగాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి 1 కొరింథి. 11:23–34 చదవండి. కొరింథీయులు ప్రభురాత్రి భోజనాన్ని ఎలా నిర్లక్ష్యంగా ఆచరించారో దుర్వినియోగ పర్చారో, దానిలో కొంతమంది అనారోగ్యంపాలై మరణించడానికి దేవుడెందుకు అనుమతించాడో వివరించండి.

విశ్వాసులు చిన్నచిన్న గుంపులుగా ఏర్పడి తమ ఆత్మవరాలను గూర్చి మాట్లాడుకోవాలి. ఒకరి మాటలనొకరు వినాలి.

ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలి. మరియు ఒకరికొరకొకరు ప్రార్థించాలి.

**కంఠత వాక్యం :** రోమా 12:10–11.

## ఆత్మవరాలనుపయోగించడానికి మార్గదర్శక సూత్రాలు

1. విశ్వాసులు చిన్నచిన్న సహవాసాలలో ఒకరికొకరు పరిచర్య చేసుకొన్నప్పుడు, వారికున్న ఆత్మవరాలు బయలుపర్చబడతాయి. ఇతరులు వాటిని గుర్తిస్తారు. క్రొత్త విశ్వాసులు పరిచర్యలో పాల్గొనకుండా నిరోధించకండి.
2. విశ్వాసులందరూ తమ ఆత్మవరాలను ఉపయోగించడానికి అవకాశాలు కల్పించండి. ఇది చిన్నచిన్న సహవాసాలలో బాగా వీలవుతుంది. మంచి బోధనా సామర్థ్యంగల వారి సందేశాలు వింటూ అలా కూర్చోవడానికి సమావేశాలను పరిమితం చేయవద్దు.
3. తమ ఆత్మవరాలనుపయోగించినప్పుడు ఇతరులపట్ల ప్రేమ కిలిగి ఉండాలని విశ్వాసులకు ఎప్పటికీ జ్ఞాపకం చేస్తూ ఉండండి.

   వ్యక్తులకు ప్రేమ లేకపోతే, కోపిష్టి వారైతే వారి వరాలు ఇతరులకు హాని కలిగిస్తాయి.
4. వారి వారి ఆత్మవరాలను బట్టి విశ్వాసులకు బాధ్యతలు, పరిచర్యలు మరియు కార్యాలు అప్పజెప్పాలి. ఏ పనులు చేయడానికి వారికి తలాంతు లేదా సామర్థ్యం లేదో ఆ పనులు వారికి అప్పగించవద్దు.
5. పెద్దలకు మాట్లాడే వరముండాలి. పరిచారకులకు సేవచేసే వరముండాలి.
6. చిన్నచిన్న జట్లలో లేదా "పరచర్య దళం"లో వేరువేరు ఆత్మవరాలు గల వ్యక్తులుండాలి. పరిశుద్ధాత్ముడు అందరి పరిచర్యను సమన్వయపరుస్తాడు. ఒకే వరం కలిగిన వ్యక్తులందరిని ఒకే చోట చేర్చవద్దు.
7. ఒక ఆత్మవరముండడంవల్ల ఇతర విశ్వాసుల మీద ఏదో అధికారం దొరికినట్టుగా భావించకూడదు. కాని ఇతరులకు ఉపయోగకరంగా ఉండేలా క్రీస్తు శరీరానికి పరిచర్యచేయడంలో వాటినుపయోగించాలి.
8. ప్రతి విశ్వాసికి ఇతరులకు మేలుకలిగించే వరముంటుంది గనుక చదువు, ఉద్యోగం, కులం ఆర్థిక స్థాయి మొదలైన వాటితో నిమిత్తం లేకుండా ప్రతి విశ్వాసి ఇతర విశ్వాసులకెంతో విలువైన వాడు.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net